


నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర

బుధవారం
15-5-2024
పేజీలు 4

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


# రాష్ట్రంలో మళ్లీ ఫ్యాన్ గాలి

**విశాఖ నుంచే ప్రమాణ స్వీకారం- మంత్రి బొత్స సత్యనారాయణ**



విశాఖపట్నం, మే 14, మేజర్‌న్యూస్ :సీఎం జగన్ అందించిన సంక్షేమం, అభివృద్ధి కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ఫ్యాన్ గాలి వీచిందని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. విశాఖలోని లాసన్స్ బే కాలనీ లో గల వైసిపి ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలు 74 శాతం మంది పలు పథకాల్లో లబ్ధి పొందారని పేర్కొన్నారు. అందుకే తిరిగి మళ్లీ వైసీపీకి పెద్ద ఎత్తున ఓట్లు వేశారని గుర్తు చేశారు. జగన్ పది కాలాలు వుండాలని ఓటు ద్వారా తీర్పు చెప్పారన్నారు. టీడీపీ ఎన్నో అబద్ధాలు చెప్పి మోసాలు చేసిందని, పలు పథకాలు నిలువరించారని మండి పడ్డారు. ఏ నాయకుడు అయినా ప్రజా జీవితంలో నిజాయితీగా ఉండాలని కానీ టీడీపీకి అదేం లేదన్నారు. ముఖ్యంగా ఈ ఎన్నికల్లోవైసిపి గెలుపు ఖాయమని, ఫలితాల తర్వాత విశాఖలో సీఎం జగన్ ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు. విశాఖ అభివృద్ధికి వైసీపీ కట్టుబడి వుందన్నారు. కూటమి ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు వైసిపికి ఓట్లు వేశారని, కూటమి ఈ ఎన్నికల్లో సామ దాన దండోపాయాలు సృష్టించారని చెప్పారు. చివరకు టీడీపీ కుట్రలు పన్ని తాను వైసిపి కి రాజీనామా చేస్తున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేశారు. దీనిపై తాను సీ పి కి ఫిర్యాదు చేశానన్నారు. ఎన్నికల్లో జగన్ చేసేదే చెప్పారని, రైతులు, పేదలు సంక్షేమం కోసమే సీఎం జగన్ పని చేశారని, రాష్ట్రంలో ప్రజలు తాను

మంచి చేశాను అని నమ్మితేనే ఓటు వేయండి అని చెప్పిన ఏకైక సీఎం జగన్ అన్నారు. టీడీపీ హయాంలో జన్మ భూమి కమిటీ అవినీతి నిర్మూలనకు సచివాలయం వ్యవస్థ తీసుకు వచ్చారు అని గుర్తు చేశారు. దేశానికే వాలంటీర్ వ్యవస్థ దిక్సూచి అని అభివర్ణించారు. రానున్న రోజుల్లో కూటమి ఎంత రెచ్చగొట్టినా వైసిపి శ్రేణులు సంయమనం పాటించాలని సూచించారు. టీడీపీ దే కుటుంబ పాలన అని బదులిచ్చారు. ఈ వీ ఎం ల మీద కూటమి ఎం పి అభ్యర్థి భరత్ అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేశారు అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ముఖ్య మంత్రి జగన్ కు వున్న నమ్మకమే వై నాట్ 175 అన్న నినాదం సరైనదే అని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ కి వైసిపి గతంలో అంశాల వారీగా మాత్రమే మద్దతు ఇచ్చింది అని ఒక ప్రశ్నకు సమాధానంగా స్పష్టం చేశారు. వైసిపి విశాఖ ఎంపీ అభ్యర్థి

బొత్స ఝాన్సీ లక్ష్మి మాట్లాడుతూ గత 35 రోజులుగా ఎన్నికల ప్రచారం చేశామని, ఈ ఎన్నికల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం చైతన్యానికి చిహ్నమని, ఇది శుభ పరిణామం అన్నారు. ఈ ఎన్నికల్లో సిఎం జగన్ విజయం ఖాయం అన్నారు. వైసిపి మేని ఫెస్టో మిగతా 2లో

# ఎవరీ ధీమా వారిదే..



## ఓటింగ్ సరళిపై భిన్నాభిప్రాయాలు

**సూర్య ఉత్తరాంధ్ర ప్రధాన ప్రతినిధి,**

ఎన్నికల హడావిడి ముగిసిపోవడంతో ఓటింగ్ సరళిపై ఎవరికి వారు అంచనాల్లో మునిగిపోయారు. పోలింగ్ రోజు సాయంత్రం ఒక్క సారిగా ఓటర్లు క్యూ కట్టడంతో పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరిగింది. ఈ పెరిగిన పోలింగ్ ఎవరికి మేలు చేస్తాదో కొద్ది రోజులు ఆగాల్సిందే...కానీ ఈ లోగా ఆ ఓటింగ్ తమకే మేలు చేస్తోందన్న అభిప్రాయంతో ఇరు పార్టీలు లెక్కలు వేసుకుంటున్నారు. 2019 ఎన్నికలతో పోల్చుకుంటే ఈ సారి శ్రీకాకుళం 75.41, విజయనగరం 79.41, మన్యం జిల్లా 75.24, విశాఖ జిల్లా 65.50, అల్లూరి జిల్లా 63.19, అనకాపల్లి జిల్లాలో 81.63 శాతం పోలింగ్ నమోదయ్యింది. గతంతో పోల్చుకుంటే ఈ సారి పోలింగ్ ఒక్క విశాఖ అర్బన్‌లో మినహా మిగిలిన అన్ని చోట్లా పోలింగ్ శాతం పెరిగింది. విశాఖ అర్బన్‌లో ఉన్న ఓటర్లలో చాలా మందికి పొరుగున ఉండే ఉత్తరాంధ్ర జిల్లాల్లోనే ఓట్లు ఉండడంతో ఈ సారి ఓటింగ్ వేసేందుకు గ్రామీణ ప్రాంతానికి తరలి వెళ్లినట్టు అంచనా వేస్తున్నారు. ఈ కారణంగానే అర్బన్‌లో స్వల్పంగా ఓటింగ్ శాతం తగ్గినట్టు అంచనా వేస్తున్నారు.

**ఎవరి ధీమా వారిదే...!**

ఈ ఎన్నికల్లో తమ పార్టీయే విజయం సాధిస్తుందన్న ధీమా అన్ని పార్టీల్లోనూ కనిపిస్తోంది. పెరిగిన ఓటింగ్ తమదేనన్న అంచనాలతో సోమవారం అర్ధరాత్రి నుంచీ కూడికలు...తీసివేత పనుల్లో అభ్యర్థుల అనుయాయులు క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం, ఎచ్చెర్ల, శ్రీకాకుళం, నరసన్నపేట నియోజక వర్గాల్లో హోరాహోరీ పోరు కనిపిస్తోంది. ఆముదాల వలస, టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజక వర్గాల్లో కూటమి అభ్యర్థులు ప్రజా తీర్పు తమకనుకూలంగా ఉందంటూ నూతనోత్సాహంతో ఉన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని పాలకొండ, పార్వతీపురం, సాలూరు నియోజక వర్గాల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలుంటాయని ఆయా నియోజక వర్గ అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే జిల్లాలోని కురుపాంలో కూటమి అభ్యర్థికి అనుకూల పవనాలు వీస్తున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఇక విజయనగరం జిల్లాలో విజయనగరం, చీపురుపల్లి నియోజక వర్గాల్లో పోటీ చేసిన అధికార పార్టీ ప్రముఖులు మాత్రం తమ పార్టీదే విజయం అన్నట్టుగా తమ అనుయాయులతో విందు చేసుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. గజపతినగరం, ఎస్. కోట, బొబ్బిలి, రాజాం నియోజక వర్గాల్లో అధికార పార్టీ అభ్యర్థులకు శృంగభంగం తప్పదని ఆ పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి 2019 ఎన్నికల్లో ఈ జిల్లాలో వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. కానీ ఈ పర్యాయం పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు చెప్పుకుంటున్నారు. విశాఖ జిల్లా పరిస్థితి పరిశీలిస్తే నమోదైన ఓటింగ్ శాతం తక్కువైనప్పటికీ గతంలో టీడీపీ గెలుచుకున్న స్థానాలు పదిలపరచుకోవడంతో పాటు వైసీపీ స్థానాలైన గాజువాక, భీమిలి, పెందుర్తి స్థానాలు సైతం కూటమి అభ్యర్థులు పాగా వేయడం ఖాయమంటూ కూటమి పెద్దలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచి అధికార వైసీపీ తీర్థం పుచ్చుకున్న దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మిగతా 2లో

## స్ట్రాంగ్ రూమ్‌కి నలువైపులా
# పోలీస్ చెక్ పోస్టు

**మూడంచెల కేంద్ర పోలీస్ బలగాలతో బందోబస్తు.- జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ.**





అనకాపల్లి, మే 14, మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ కు సంబంధించిన ఈవీఎం బాక్స్ లను శంకరం గ్రామం, జిల్లా కలెక్టరేట్ దగ్గరనున్న ఫ్యూచర్ వరల్డ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలలో భద్రపరచడం జరిగిందని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం ఫ్యూచర్ వరల్డ్ పాఠశాలలో స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన మూడంచెల కేంద్ర పోలీస్ బలగాల గార్డును, జిల్లా ఆర్మ్డ్ పోలీస్ గార్డును, సివిల్ పోలీస్ బందోబస్తును పరిశీలించి పలు సూచనలు, ఆదేశాలను జారీ చేసారు. స్ట్రాంగ్ రూమ్ కి నలువైపులా పోలీస్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా సమర్ధవంతముగా విధులు నిర్వర్తించాలని, జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఎటువంటి మిగతా 2లో

## ఆ వార్డుసచివాలయ సెక్రటరీకి
# ఎన్నికలు కలిసి వచ్చాయి

పరవాడ, మే 14, మేజర్ న్యూస్:సార్వత్రిక ఎన్నికల ప్రకటన ఎన్నికల నిర్వహణ జీవీఎంసీ పరిధిలో గల వార్డు సచివాలయం కార్యదర్శులకు ప్లానింగ్ డిపార్ట్మెంట్ సిబ్బందికి బాగా కలిసి వచ్చింది ఎక్కడికి అక్కడ ఎన్నికల అయ్యేలోగా అక్రమ కట్టడాలు నిర్మించడమే పనిగా పెట్టుకున్నారు అక్రమ కట్టడాలను నిలిపివేయవలసిన సచివాలయ సిబ్బంది వారిని ప్రోత్సహిస్తూ ఎన్నికలు పూర్తయ్యేలోగా అక్రమ కట్టడాలు నిర్మించే విధంగా చేపట్టడం జీవీఎంసీకే సిగ్గుచేటుగా మారింది. గ్రేటర్ విశాఖ 79 వ వార్డు లంకెలపాలెం టౌన్ ప్లానింగ్ సెక్రెటరీకి ఎన్నికలు బాగా కలిసి వచ్చాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుండి అధికారులందరూ ఎన్నికల ప్రక్రియలో తనములకలై ఉండగా, ఈయన మాత్రం తన వార్డు పరిధిలో అక్రమ నిర్మాణాలను కట్టుకునే వారికి సహకరించడంలో చాలా బిజీ అయిపోయాడు. 79 వ వార్డు లంకెలపాలెం సచివాలయ పరిధిలో టౌన్ ప్లానింగ్ సెక్రటరీగా పనిచేస్తున్న వంశీ పై ఇప్పటికీ చాలా ఫిర్యాదులు ఉన్నతాధికారులకు అందినప్పటికీ అతనిపై చర్యలు తీసుకోవడం లేదు. రాజకీయ నాయకుల అండదండలు ఉండి నిబంధనలు లేకుండా నిర్మించిన నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా వారికి వత్తాసు పలుకుతురనే ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. 79 వ వార్డు లంకెలపాలెంలో తాజాగా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణా ల వద్ద భారీ మొత్తంలో లంచాలు నొక్కేసి ఫిర్యాదు చేసిన కనీసం ఆ నిర్మాణం పై చర్యలు



తీసుకోవడం లేదని అంటున్నారు. ఎన్నికల సమయంలో ఇటువంటి ఉద్యోగులు కొందరి మెప్పు కోసం కేసీఆర్ సహాయం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరువచ్చే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ఇటువంటి అక్రమ కట్టడాలు ప్రోత్సహిస్తున్న ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా లంకెలపాలెం సచివాలయ పరిధిలో జరిగిన అక్రమ నిర్మాణాలు పై జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలని అక్రమ నిర్మాణదారుల నుండి అపరాధ రుసుము వసూలు చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

## రక్త దానం
# అందరి బాధ్యత

4 లో



# మునగపాకలో
# రెవెన్యూ లీలలు

**భారీగా గ్రావెల్ తరలింపు**

**మామూళ్ల మత్తులో మైన్స్ అధికారులు**

**పంట కాలువలు పూడ్చేసి...**

**బాహాటంగా బరితెగింపు**



**అనుమతులు లేకుండానే పంట భూములలో లేఅవుట్ నిర్మాణం**




2 లో

## సైలెంట్ గా ఓటు
# బటన్ నొక్కేశారు ..

**- అంతు పట్టని ఓటర్ మనోగతం**

**-ఫలితం కోసం ఎవరి అంచనాలు వారివి**



నరసన్నపేట మే 14 (మేజర్ న్యూస్ ): శ్రీకాకుళం జిల్లా ఓటర్ల మనోగతం రాజకీయ పార్టీ నాయకులకు అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. ఎవరికి ఓటు వేశారో జూన్ 4 వరకు వేచి ఉండక తప్పదని, ఓటింగ్ శాతం తమకే లభిస్తుందని రాజకీయపక్షాల నేతలు బహిర్గతంగా బీరాలు పలుకుతున్నా, లోలోపల గుబులు గుబులుగా ఉన్నారు. నమోదైన పోలింగ్ వివరాలు చూస్తే ఇచ్ఛాపురం 69.52%, పలాస 74.94%, టెక్కలి 78.58%, పాతపట్నం 70.24%, ఎచ్చెర్ల 87%, నరసన్నపేట 80.50%, శ్రీకాకుళం 65.85%, ఆమదాలవలస 79.40%, శాతంతో సగటు ఓటరు తన మనోగతాన్ని ఈవీఎం లో నిక్షిప్తం చేశాడు. పోలింగ్ పర్సంటేజ్ పెరగడంతోతమకే లాబిస్తుందని పాలక ప్రతిపక్ష పార్టీలు చంకల గుద్దుకుంటూ ఉన్నా, ఓటర్ అన్న నొక్కిన బటన్ ఎవరు లైట్ వెలుగుతుందో వేచి చూడాలి. ఓటు వేసే సమయంలో గాని అనంతరం గానీ ఓటర్ మనోనిబ్బరముగా తన పని తాను కానిచ్చేసి నాయకుల వైపు నవ్వులు విసిరేశాడు. నవ్వు చూసి మురిసిపోయిన నాయకుడు భవిష్యత్తు భగవంతుడుకే ఎరుక. ఓటు హక్కు వినియోగించుకున్న వారు మాత్రం ఎక్కడా వారి అభిమతాన్ని బహిర్గతం చేయడం లేదు, సంక్షేమ పథకాలు, డి బి టి విధానం ద్వారా తమ పంచిన పథకాలు తమని తప్పనిసరిగా నిలబెడతాయని అధికార పక్షం ధీమా తో

# ఎవరి ధీమా వారిదే..

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు వైసీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుత ఎన్నికల్లో తన విజయం ఖాయమైపోయినట్టు ధీమాతో ఉన్నా కూటమి అభ్యర్థి వంశీకృష్ణ యాదవ్ గెలుపును ఎవ్వరూ నిలువరించలేరని పరిశీలకుల ఉవాచ.

అనకాపల్లి జిల్లాకు సంబంధించి గత ఎన్నికల్లో ఈ నియోజక వర్గాల నుంచి టీడీపీకి ప్రాతినిధ్యం వహించే అవకాశమే లేకుండా పోయింది. కానీ ఈ పర్యాయం అదే పరిస్థితి అధికార పార్టీకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నట్టు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే వైసీపీ అభ్యర్థుల అనుయాయుల వ్యాఖ్యలు బలాన్ని చేకూర్చుతున్నాయి. అల్లూరి జిల్లాలోని మూడు నియోజక వర్గాల్లో పాడేరు, రంపచోడవరం నియోజక వర్గాల్లో కూటమి అభ్యర్థులు దూకుడు ప్రదర్శిస్తుండగా అరుకు నియోజక వర్గంలో మాత్రం అధికార పార్టీ తన ప్రాభవాన్ని నిలబెట్టుకుంటున్నట్టు వార్తలు అందుతున్నాయి.

పార్లమెంట్‌లకు సంబంధించి...!

ఇదిలా ఉండగా పార్లమెంట్ నియోజక వర్గాలకు సంబంధించి ఉత్తరాంధ్ర పరిధిలోని అరుకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి స్థానాల్లో కూటమి అభ్యర్థులు దూకుడు ప్రదర్శించినట్టు పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అరుకు పార్లమెంట్ పరిధిలో ఓటింగ్ శాతం తక్కువైనా ఫలితం మాత్రం సుస్పష్టంగా కనిపిస్తోందని కూటమి వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో మళ్ళీ ఫ్యాన్ గాలి

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా ఇచ్చిన హామీలు అమలు కి వైసిపి కట్టుబడి వుందని స్పష్టం చేశారు. వైసిపి విశాఖ అధ్యక్షుడు కోలా గురువులు మాట్లాడుతూ సిఎం జగన్ నాయకత్వంలో పథకాలు అమలు చూసిన ప్రజలు మళ్ళీ జగన్ నే కోరుకుంటున్నారని, అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున ఓట్లు వేశారని తెలిపారు. జూన్ 4 న వైసిపి విజయం ఖాయమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ కోట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌కి నలువైపులా పోలీస్ చెక్ పోస్టు

(మొదటి పేజీ తరువాయి)

అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకునే అవకాశం లేకుండా జిల్లా వ్యాప్తంగా పోలీస్ పికెట్లు, మొబైల్ పెట్రోలింగ్ పార్టీలను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీలు వారు అందరూ సంయమనం పాటించాలని, ఏమైనా ఇబ్బందులు ఎదురైన యెడల పోలీస్ వారికి తక్షణం సమాచారం అందించాలని, నిరంతరం అందుబాటులో పోలీసు వారు ఉంటారని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు.

# సైలెంట్ గా ఓటు బటన్ నొక్కేశారు ..

(మొదటి పేజీ తరువాయి)

ఉండగా, ప్రభుత్వంపై ఉన్న తీవ్ర వ్యతిరేకత, నిరుద్యోగము, అభివృద్ధి రహిత పాలన, జనసేన యువత ఓట్లు, బిజెపి చరిష్మా, చంద్రబాబు పాలన అనుభవము, స్థానిక రాజకీయ ముఖచిత్రాలు తమకే అనుకూలిస్తాయని కూటమి ధీమాతో ఉంది. ఓటర్ నాడి మాత్రం ఎవరికీ చిక్కడం లేదు. గెలుపు మాటలు బహిర్గతంగా వినబడుతున్న లో లోపల లెక్కల తికమకలు పెడుతున్నాయి. జూన్ 4వ తేదీన వెలువడే ఫలితాలు నాయకుల భవితవ్యాన్ని తేలుస్తాయి. అంతవరకు నియోజకవర్గలలో ఎవరి లెక్కలు వారు వేసుకుంటూ, వీధి వీధికి ఒక విశ్లేషకుడు, ఎనాలసిస్ట్, పార్టీ వీరాభిమాని ప్రగల్భాలు పలుకుతూనే ఉన్నారు .

## ఓటరు మహాశయులకు హృదయ పూర్వక ధన్యవాదములు

భీమునిపట్నం, మే 14, మేజర్ న్యూస్ : నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం మండుటెండలను లెక్కచేయకుండా గంటలకొలది క్యూ లైన్లో నిలబడి ఓటువేసిన భవిష్యత్తు అభివృద్ధి సాధకులకు నా హృదయపూర్వక ధన్యవాదములు. 2019 కంటే ఈ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరిగిందని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపిన నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకుంటున్నారని స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. యువత, మహిళలు, వృద్ధులు అధికసంఖ్యలో పాల్గొని ఓటువేయడం కోసం ముందుకు రావడం శుభపరిణామం. ఓటరులో వచ్చిన ఈ చైతన్యం యువత అభివృద్ధికి మార్పు, మహిళల రక్షణకు చిహ్నం, రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు నాంది. ఇలాంటి చైతన్యం రాష్ట్రాన్ని ఏ స్థాయిలో నిలబెడుతుందో చూడాలి. ముఖ్యంగా బ్రతుకుతెరువుకోసం ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లిన వారు కుటుంబాలతో సొంత ఖర్చులను భరించి రాష్ట్ర భవిష్యత్తు కోసం ఓటువేయడానికి రావడం అనేది మంచి ఆలోచన. ఈ రోజు రాష్ట్ర మార్పుకోసం తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర పార్టీల నాయకులు అందరూ ఎంతో ముందుచూపుతో ఆలోచన చేసారు. ఉమ్మడి కూటమి పార్టీల పిలుపుతో ఓటువేసిన నా ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి , నా గురువర్యులకు అందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు

# పెదగదిలిలో మజ్జిగ పంపిణీ



ఆరిలోవ, మే 14 (మేజర్ న్యూస్ ) జీవీఎంసీ 12వ వార్డు పరిధిలో గల పెదగదిలి శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో కడుపుకోట్ల అప్పారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా మజ్జిగ చలివేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. అనంతరం పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవికాలంలో ప్రజల దాహం తీర్చేందుకు ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం శుభపరిణీయమని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్‌టిపిసి-సింహాద్రిక ఎన్విరాన్‌మెంటల్ ఎక్సలెన్స్ అవార్డు

పరవాడ మే 14 మేజర్ న్యూస్ఫసింహాద్రి ఎన్టీపీసీ కి ఎన్విరాన్‌మెంటల్ ఎక్సలెన్స్ కోసం గ్రీన్ లీఫ్ ప్లాటినం అవార్డు 2023 కు ఎంపిక అయింది. ఈ మేరకు ఢిల్లీలో న్యూ ఢిల్లీలోని ఎపెక్స్ ఇండియా ఫౌండేషన్ ద్వారా షీల్డ్ మరియు మెరిట్ సర్టిఫికేట్ అందించారని ఎన్ టి పి సి పి ఆర్ ఓ అఖిలేష్ త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డు ను ఉత్తమ అభ్యాసాలను అవలంబించడం ద్వారా ఎన్ టి పి సిసింహాద్రి యొక్క నిరంతర కృషి మరియు సహకారాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. సింహాద్రి ఎన్టిపిసి ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు వరుసగా ఎంపిక కావడం ఇది మూడోసారి అని తెలిపారు. పచ్చదనం మరియు పరిశుభ్రమైన పర్యావరణం పై హాలో పరిశ్రమలలో పరిశీలించిన ఎపెక్స్ ఇండియా ఫౌండేషన్ క్లీన్ అండ్ గ్రీన్ ప్రొడక్షన్ కోసం దీర్ఘకాలంలో పర్యావరణ ప్రాంతాలపై సానుకూల ప్రభావం చూపే క్రియాశీల ప్రమేయం మరియు చర్యలను కొనసాగిస్తూ పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న ఉత్సాహాన్ని ప్రశంసించడం ఈ అవార్డు ఉద్దేశం అని తెలిపారు.

# మునగపాకలో రెవెన్యూ లీలలు.

అనకాపల్లి, మే 14, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా మునగపాక మండలంలో రియల్ మాఫియా బరితెగించింది. అధికారులు అందరూ ఎన్నికల విధుల్లో బిజీగా ఉండడంతో పంట పొలాలను అనుమతులు లేకుండానే ఐదారు అడుగుల ఎత్తుకు గ్రావెల్ పూడ్చి లేఅవుట్ వేస్తున్నారు. సుమారు 25 నుంచి 30 ఎకరాల పంట పొలాలను రైతుల వద్ద నుంచి డవలప్మెంట్ పేరుతో భూములు సేకరించి అడ్డుగా ఉన్న పంట కాలువలను సైతం గ్రావెల్ వేసి అడ్డగిస్తూ ఇతర పొలాలకు పంట నీరు చేరకుండా వాటిని కూడా ఎండగట్టి చౌకగా కొట్టేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా రెవెన్యూ అధికారులు పట్టనట్లు వ్యవహరించడం వెనుక రెవెన్యూ అధికారుల హస్తం ఉందని పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే లోతట్టు ప్రాంతం కావడంతో ఇంత పెద్ద లేఔట్ కి అవసరం అయినా గ్రావెల్ అనకాపల్లి మండలం వేట జంగాలపాలెం, కుంచంగి ప్రాంతాల నుంచి అనుమతి లేని వాహనాలు, అనుమతి లేని కొండలని తవ్వించి మరీ ఇక్కడకు తీసుకువచ్చి లోతట్టు ప్రాంతాన్ని ఎత్తు చేయడం వెనుక మైన్స్ అధికారులకు కూడా మామ్ముళ్ళు అందుతున్నట్లు సమాచారం. మునగపాక ప్రాంతానికి చెందిన పలువురు రియల్ ఎస్టేట్ డాన్ లు మాఫియాగా ఏర్పడి ఇక్కడి రైతులను మభ్యపెట్టి అనుమతులు సంగతి గాలికి వదిలి నిర్మాణాలను బాహటంగా చేయడం విశేషంగా ప్రజలు చెప్పుకుంటున్నారు. అచ్యుతాపురం - అనకాపల్లి ప్రధాన రహదారికి ఆనుకొని, మునగపాక సబ్ స్టేషన్ ఎదురుగా వేస్తున్న ప్రస్తుత లేఔట్ కు మంచి గిరాకీ వస్తుందని పంట భూములను నాశనం చేసి గృహ సముదాయాలు నిర్మించడం సరికాదని, పొలాలే లేకపోతే తిండి ఎలా వస్తుందని ఇక్కడి రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు తమ ఇష్టం లేకపోయినా చుట్టూ ఉన్న రైతుల దగ్గర లాక్కోవడంతో పొలాలకు వెళ్ళే దారిలేక తక్కువ రేట్ ఇచ్చినా తప్పక ఇవ్వవలసి వస్తుందని రియల్ ఎస్టేట్ మాఫియా బెదిరింపులకు తలొగ్గక తప్పడం లేదని ఇక్కడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పంట పొలాలను, పంట నీరు పారే కాలువలను కాపాడాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

# కూటమిదే విజయం...



అనకాపల్లి మే 14 సూర్య ప్రతినిధి

సోమవారం జరిగిన ఎన్నికల్లో ప్రజలు మద్దతుతో కూటమి ఘనవిజయం సాధించడం ఖాయమని మాజీ మంత్రి జనసేన టీడిపి బిజెపి ఉమ్మడి అనకాపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక రింగ్ రోడ్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ మార్పు రావాలని బహిరంగంగా ప్రజలు జనసేన టిడిపి బిజెపి కూటమికి మద్దతు తెలియజేశారని చెప్పారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేశారన్నారని రాత్రి ఒంటిగంట వరకు పోలింగ్ బూత్ లలో ఉండి ఓటింగ్ లో పాల్గొన్నార

%శీ%టే ప్రజలు తీర్పు ఏ విధంగా ఉండబోతుందో ఊహించవచ్చు అన్నారు. అనకాపల్లి జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన తనకు మద్దతు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు సంక్షేమం అభివృద్ధి అందించడానికి రానున్న ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజల ఆశీస్సులతో కూటమి అధికారంలోకి రాబోవుతుందనేది ఈ ఎన్నికలలో స్పష్టమై%శీ%దని అన్నారు. అనకాపల్లిలో 79.8% ఓట్లు నమోదు అయ్యాయని పోస్టల్ బ్యాలెట్లు కలిపి ఫలితాలు జూన్ 4 న వెలువడనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో బొడ్డేడ జోగినాయుడు , శ్రీరామదాసు గోవింద , యువ నాయకులు కాంద్రేగుల శ్రీరామ్ , తాడి రామకృష్ణ , మంగా ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా కేసులను సులువుగా పరిష్కరించుకోవచ్చు

## జూనియర్ సివిల్ జడ్జి బి .ఎం.ఆర్ .ప్రసన్నలత

**కోటబొమ్మాళి, మే 14, మేజర్‌న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలపై కోటబొమ్మాళి బార్ అసోసియేషన్ లో కోటబొమ్మాళి న్యాయవాదులకు మధ్యవర్తిత్వముపై అవగాహన సదస్సును కోటబొమ్మాళి మండల న్యాయ సేవా సంఘం నిర్వహించడం జరిగినది. కోటబొమ్మాళి జూనియర్ సివిల్ జడ్జ్ బి .ఎం. ఆర్ .ప్రసన్న లత ఆధ్వర్యంలో న్యాయవాదులకు మధ్యవర్తిత్వం పై అవగాహన సదస్సును నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యవర్తిత్వం నిర్వహించి పార్టీల మధ్య కొంత సామరస్య వాతావరణం కల్పించడం ద్వారా, తదుపరి ఆ కేసులను సులువుగా పరిష్కరించవచ్చని తెలిపారు. 2015 సంవత్సరము నుండి ఈ మధ్యవర్తత్వము విధానాన్ని సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు కూడా అమలుపరుస్తున్నారని, శ్రీకాకుళంలో మధ్యవర్తిత్వ కేంద్రం కూడా నెలకొల్పబడిందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా కోర్టు ఆవరణలో గల న్యాయ సేవా సదన్ బిల్డింగ్ వద్దనే మీడియేషన్ సెంటర్ లేదా మధ్యవర్తిత్వ కేంద్రమును నెలకొల్పి అచ్చట శిక్షణ పొందిన మధ్యవర్తుల ద్వారా అనగా న్యాయవాదులు లేదా స్వచ్ఛంద కార్యకర్తలు

వివిధ రకముల మధ్యవర్తత్వము ద్వారా శిక్షణ పొందిన వారి ద్వారా కేసులలో మధ్యవర్తత్వాన్ని నిర్వహించి కేసులు సులువుగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడుతున్నామని అదే విధంగా న్యాయవాదుల్లో లేదా స్వచ్ఛంద కార్యకర్తలు ఎవరైనా దరఖాస్తుల ఇచ్చిన ఎడల అది శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు పంపించి తద్వారా శిక్షణ ఇప్పించి తదుపరి వారని మధ్యవర్తులుగా నియమించడం జరుగుతుందని తెలిపారు. అన్ని రకముల సివిల్ కేసులు రాజీ పడదగ్గ లేదా మధ్యవర్తత్వం నిర్వహించదగ్గ క్రిమినల్ కేసులలో అదేవిధంగా భార్యాభర్తల కేసులలో కూడా ఈ మధ్యవర్తత్వము చాలా ఉపయోగంగా పడుతుందని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంఘ అధ్యక్షులు లఖినేని శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు వై వెంకట్రావు, బి ధర్మారావు , సి. హెచ్. వెంకట్రావు, కే. వెంకటరావు, బి నారాయణరావు, వి. అప్పలనాయుడు, పి వాసుదేవరావు, కే. మన్మధరావు, వి.నేతాజీ రావు, కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.





## నియోజకవర్గ ఓటర్లకు కృత్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, మే 14, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం కృషి చేసిన టీడీపీ నా యకులకు కార్యకర్తలకు టీడీపీ పార్టీ కి ఓటు వేసిన ప్రతి ఓటరుకు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు గెలుపు పై ఆమె ధీమా వ్యక్తము చేసారు గెలిచా క ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అన్నారు.

# జూన్ 4 వరకూ అబ్యర్థుల భవితవ్యం ఈవీఎంలో నిక్షిప్తం

**వంగర, మే 14, మేజర్‌న్యూస్:** పోలింగ్ ప్రక్రియ ముగిసింది. నేతల తలరాతలకు సంబంధించన ఓట్లు ఈవీఎంలలో నిక్షిప్తం అయ్యాయి. అధికార యంత్రాంగం వీటిని భద్రపరిచారు. జూన్ 4 న ఓట్లలెక్కింపు జరగ నుంది. అంతవరకూ ఈ వీ ఎంలలోనే అభ్యర్థులు జాతకాలు ఉండ నున్నాయని చెప్పక తప్పదు. అంతవరకూ ఫలితాల కోసం అంత వరకూ అభ్యర్థులు ఎదురు చూడక తప్పదు. ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరగడంతో ఎవరి తలరాతలు ఎలా మారుతాయో చూడాలి. అయితే ఈ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎవరి ధీమాలోవారు ఉన్నారు.

అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ఓటర్లు తమ ఓటు హక్కు దారా ఇచ్చిన తీర్పు ఈవీఎంల స్ట్రాంగ్ రూంలో భద్రంగాఉంది. ఇరు పార్టీల నాయకులు సమక్షంలో ఈ వీ ఎం లను భద్రపరిచారు. విజయనగరం జిల్లాలో గల ఏడునియోజకవర్గాల్లో పోలింగ్ శాతంఅధికంగా నమోదు అయింది. రాజాం నియోజక వర్గంలో 75.83 శాతం, చీపురు పల్లినియోజక వర్గంలో 82.90 శాతం, నిమర్ల నియోజక వర్గంలో 84.83 శాతంగా నమోదైంది. అంతేకాకుండా బొబ్బిలిఅసెంబ్లీ నియోజకవర్గంలో 80.65 శాతం, గజపతి నగరం నియోజకవర్గంలో 85.16 శాతం, విజయనగరం నియోజక వర్గంలో66.60 శాతం, ఎస్.కోట నియోజకవర్గంలో 83.70శాతం నమోదుకాగా విజయనగరం జిల్లా మొత్తం చూసుకొంటే ఓటింగ్శాతం చూసుకొంటే 80.33 ఓటింగ్ శాతంగా నమోదైంది. మంగళ వారం నాడు మధ్యాహ్నం12 గంటలకు అందిన సమాచారం మేరకుతెలిసింది.

## రావికమతం మండలంలో 83.97శాతం పోలింగ్

**రావికమతం, మే 14, మేజర్‌న్యూస్:** మండలంలో సోమవారం పోలింగ్ పూర్తిగా ముగిసిందని తహసిల్దార్ రమణారావు తెలిపారు. నాలుగు పోలింగ్ కేంద్రాల్లో రాత్రి 9 గంటల వరకు పోలింగ్ కొనసాగిందని చెప్పారు. మండలంలో ఆరు సెక్టార్లో 55వేల 649 మంది ఓటర్లుకు ఓటు హక్కు ఉందన్నారు. వీరిలో సోమవారం 46 వేల 734 మంది వారి ఓటు హక్కును వినియోగించుకున్నారని వివరించారు. వినియోగించుకున్న వారి శాతం83.97 శాతం గా నమోదు అయిందని తహసీల్దార్ చెప్పారు.









**ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని ఈవీఎంల స్ట్రాంగ్ రూములకు అభ్యర్థుల సమక్షంలో సీల్ వేస్తున్న ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ తదితరులు**

**- (విశాఖపట్నం- మేజర్‌న్యూస్)**

## స్ట్రాంగ్ రూముల్లో భద్రంగా ఈవిఎంలు



**విజయనగరం బ్యూరో, మే 14, మేజర్‌న్యూస్:** ఓటింగ్ ప్రక్రియ ముగియడంతో, ఈవిఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. లెండి ఇంజనీరింగ్ కళాశాలలో చీపురుపల్లి, రాజాం, నెల్లిమర్ల, ఎస్.కోట, గజపతినగరం నియోజకవర్గాల ఈవిఎంలను, జెఎన్‌టియు గురజాడ విశ్వవిద్యాలయంలో విజయనగరం, బొబ్బిలి నియోజకవర్గాల ఇవిఎంలను భద్రపరిచారు. జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి, ఆయా నియోజకవర్గాల సాధారణ ఎన్నికల పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా పర్యవేక్షణలో, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో ఈవిఎం స్ట్రాంగ్ రూమ్‌లకు సీళ్లు వేశారు. స్ట్రాంగు రూములవద్ద సిసి కెమేరాలు, బారికేడింగ్, పటిష్టమైన భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. వీటికి సమీపంలోనే కౌంటింగ్ హాళ్లను సిద్ధం చేసి, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేయనున్నారు.

## స్ట్రాంగ్ రూములకు చేరిన ఈవీఎంలు, సామాగ్రి

### భద్రత నడుమ సీల్ చేసిన అధికారులు

**పార్వతీపురం, మే 14, మేజర్‌న్యూస్:** అత్యంత కట్టుదిట్టమైన మూడు అంచెల భద్రతా సిబ్బంది పహరా నడుమ జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన సాధారణ ఎన్నికల సంబంధిత ఈవీఎంలు, ఇతర ఎన్నికల సామాగ్రి స్ట్రాంగ్ రూములకు చేరినట్లు జిల్లా ఎన్నికల అధికారి, అరుకు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు అభ్యర్థి తరపు ప్రతినిధుల సమక్షంలో చేరిన యువ్యములు ఇతర సామాగ్రిని కట్టుదిట్టమైన భద్రత నడుమ స్ట్రాంగ్ రూములలో భద్రపరిచి సీలు వేసినట్లు అక్కడ ఆయా ప్రతినిధుల సంతకాలు క్రోడీకరించినట్లు తెలిపారు. ముందుగా స్ట్రాంగ్ రూమ్ కి చేరిన ఈవీఎంలు ఇతర సామగ్రిని అరకు పార్లమెంటుతోపాటు మన్యం జిల్లా పరిధిలోని పాలకొండ ,పార్వతీపురం, కురుపాం, సాలూరు నియోజకవర్గ బెటర్నింగ్ అధికారులతో సిబ్బంది నుండి వచ్చిన సంబంధిత ఈవీఎంలను నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం అరకు పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు ప్రమోద్ కుమార్ మెహర్దా, పోలీస్ పరిశీలకులు మన్సూరి లా సమక్షంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రజాప్రతినిధులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే లెక్కింపు ప్రక్రియ వరకు ఆయా ప్రతినిధులు స్ట్రాంగ్ రూములకు వచ్చి అవసరమైతే



పరిశీలించుకోవచ్చని అన్నారు. వారికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇవ్వబడతాయని తెలిపారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మూడంచెల భద్రత నడుమ స్ట్రాంగ్ రూములు నిర్వహణ ఉంటుందని మొదటి దశలో స్థానిక పోలీసులతో రెండవ దశలో రాష్ట్రసాయుదబలగాలు, మూడవ స్థాయిలో కేంద్ర సాయుధ బలగాలు పహర చేస్తుంటాయని నిరంతరం వారి పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూములు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీలు డాక్టర్ ఓ దిలీప్ కిరణ్, సునీల్ శరన్, డిఆర్ఓ జి కేశవరావు నాయుడు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

### గురుకులంలో రేపు

## ఇంటర్ ప్రవేశాలకు ఎంపికలు




**పూసపాటిరేగ, మే 14, మేజర్‌న్యూస్:** మండలంలోని కుక్కిల్లి గురుకుల విద్యాలయంలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు కౌన్సిలింగ్ గురువారం జరగనున్నట్లు గురుకుల విద్యాలయ ప్రధాన ఆచార్యులు పూర్ణచంద్రావు తెలిపారు. ఇటీవల దరఖాస్తు చేసుకున్న వారందరికీ కౌన్సిలింగ్ నిమిత్తం అర్హత జాబితా విద్యార్థులకు అందజేయడం జరిగిందని, ఈ విషయాన్ని గుర్తించి గురువారం జరగనున్న కౌన్సిలింగ్ కార్యక్రమం కు అన్ని ధ్రువపత్రాలతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ ఓ ప్రకటనలో తెలిపారు.

### తోషినివల్ వాకర్స్ క్లబ్

## ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి




**విజయనగరం, మే 14, మేజర్‌న్యూస్:** తోషినివాల్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్నంలోని ఆర్ అండ్ బి కూడలి వద్ద మండుతున్న ఎండలకు ప్రజలకు దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పిన్నింటి సూర్యనారాయణ సహకారంతో క్లబ్ సభ్యులు ఆదినారాయణ, బసవ మూర్తి జనార్ధన్ రావు, భాస్కరరావు సభ్యులచే ఈ శిబిరాన్ని గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్నారు. ఎండ వేడిమికి బయటికి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు చల్లటి మజ్జిగను పంపిణీ చేస్తున్నట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. వేసవి తాపం ఎక్కువగా ఉన్నందున చిన్నారులు వృద్ధులు బాలింతలు అనవసరంగా బయటికి రావద్దని సూచించారు. క్లబ్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## మీడియాకు ముఖం చాటేసిన రాజకీయ పార్టీలు

### - కనీసం చిన్న యాడ్ తోనైనా సంతృప్తి పరచని వైనం - కవరేజ్ తగ్గ మైలేజ్ లేదని సంస్థల టార్చర్ - కనీస స్పందన లేని నాయకుల -విస్మయము వ్యక్తం చేసిన విలేకరులు

**నరసన్నపేట, మే 14, మేజర్‌న్యూస్:** మీడియా కవరేజ్ కి వెళ్ళిన మీడియా సోదరులపట్ల రాజకీయ నాయకులు ప్రవర్తిస్తున్న తీరు పట్ల తీవ్ర ఆక్షేపణ చేస్తున్న జర్నలిస్టులు రాజకీయ నాయకులకు మీడియా కావాలి, వారి కార్యక్రమాలకు ప్రచారం చేయాలి, ప్రతి చిన్నమాట పెద్దమాటకు ప్రజలకు తీసుకెళ్లడానికి మీడియా కావాలి. ఇలా తీసుకుని వెళుతున్న క్రమంలో పెద్ద కార్పొరేట్ చానల్స్ తో పాటు, చిన్న చిన్న మీడియా వాళ్ళు తమ స్థాయికి తగ్గ ప్రచారం వారు చేస్తున్నారు. సొంత ఖర్చులతో ప్రెస్ మీట్ ఎంతో దూరంలో ఉన్న వచ్చి కవర్ చేస్తున్నారు. అలాంటి వారికి కనీసం చిన్నపాటి యాడ్ ఇవ్వాలన్న కనీస జ్ఞానం రాజకీయ పార్టీలకు లేదు. కుటుంబ పోషణ నిమిత్తం జర్నలిజాన్ని వృత్తిగా నమ్ముకొని పని చేస్తున్నా వారిని పట్టించుకునే ప్రభుత్వాలు లేవు. ఉపాధి లేదు. ఎన్నికల సమయంలోనైనా చిన్న యాడ్ ద్వారా సంతృప్తిపరుస్తారని సంస్థ దగ్గర మాట నిలబడుతుందని, మీడియా సోదరులు ఎదురు చూశారు. కనీసం పట్టించుకోకుండా ఓటుకు నోటు పంపిణీ చేసిన రాజకీయ నాయకులు తమ ప్రచారాన్ని అందరిలోకి తీసుకెళ్లిన విలేకరులను మాత్రం కన్నెత్తి చూడలేదు. ఇన్ని రోజులు మీడియా వారిని వాడుకుని చివరి ప్రెస్ మీట్ లో కూడా వీరి ఊసు ఎత్తని రాజకీయ నాయకుల తీరును తీవ్రంగా ఖండిస్తున్న జర్నలిస్టులు. కెమెరా పట్టిన ప్రతి వ్యక్తి తన వ్యక్తిత్వాన్ని తకట్టుపెట్టవలసిన అవసరం లేదని, ఇలాంటి వారి ప్రచారం కల్పించవలసిన అవసరం లేదని ఇలాంటి నాయకుల వద్ద కెమెరా పెట్టవద్దని, ఇలాంటి వారిని ప్రచారం చేయడం చేయవద్దని పలువురు జర్నలిస్టులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



**పాలకొండ, మే 14, మేజర్‌న్యూస్:** మండలం రాజుపేట జంక్షన్ వద్ద పాలకొండ, సీతంపేట తహసీల్దార్ లు ప్రయానిస్తున్న కారు టైరు పేలి ప్రక్కన వున్న పొలంలోకి కారు వెళ్ళిపోయింది. నిన్న జరిగిన ఎన్నికల ఈవీఎంలు, వివి ప్యాడ్స్ ను పార్వతీపురంకు తరలించి తిరుగు ప్రయాణంలో ఈ కారు ప్రమాదం జరిగింది. ఈ కారులో పాలకొండ, సీతంపేట తాసిల్దారులు వరహాలు, కృష్ణరావు తో పాటు కార్యాలయం సిబ్బంది ప్రయానిస్తున్నారు. ఆ సమయంలో ఎన్నికల విధులు ముగించుకొని పాలకొండకు పాలకొండ డిఎస్పి కృష్ణారావు వస్తున్నారు. ఈ కారు ప్రమాదం చూసి వెంటనే కారు దిగి, ప్రమాదం జరిగిన కారులో చిక్కుకున్న వారిని డీఎస్పీ కృష్ణారావు మరియు సిబ్బంది బైటకు తీశారు.గాయాలు పాలైన ఇద్దరు తాసిల్దార్లను, సిబ్బంది ని పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రికు తరలించారు.

# రక్తధానం అందరి బాధ్యత

### శ్రీకాకుళం టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గొండు శంకర్



**శ్రీకాకుళం, మే 14, మేజర్‌న్యూస్:** రక్తధానం ప్రతీ ఒక్కరి బాధ్యతని శ్రీకాకుళం టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు. శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పుడూ లేనంతగా ఓటరుదారులు తమ ఓటు హక్కుని వినియోగించుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఒక ప్రక్క క్షణం తీరిక లేకుండా గత కొన్ని నెలలుగా కష్టపడుతూ ప్రజలనాడిని తెలుసుకున్న గొండు శంకర్ ఒక వైపు ఎలెక్షన్ పర్యవేక్షణలో ఉంటూ ఈ రోజు ఒక బాధ్యతగల వ్యక్తిగా తన రక్తపు సిరాను స్థానిక ఇండియన్ రెడ్ క్రాస్ రక్త నిధిలో బొట్టు బొట్టు అందించి అందరిలో స్ఫూర్తి నింపారని రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్ మోహన్ రావు అన్నారు. అలాగే డిసిసి బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్. రమేష్ తన రక్తపు బొట్టుని అందించటం ఆనందధాయాకమన్నారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ రక్తధానం చెయ్యటం ఎంత అవసరమో, ఆరోగ్యాపరంగా ఉపయోగాలను వివరిస్తూ, సోమవారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ శ్రీ శ్రీ రవిశంకర్ గురూజీ జన్మదినం సందర్భంగా రక్తదానం చెయ్యటం జరిగిందని, మీరు కూడా తమ జన్మదినాన, పెళ్లి రోజున గాని, ఇతరాత్ర వేడుకలలో భాగంగా సేవా దృక్పదంతో ఆలోచించి ఏదో ఒక మంచి పనికి పూనుకోవాలని పిలుపునిచ్చారు. నగరంలో సేవలందిస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్, లైన్స్ క్లబ్, జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్, వాకర్స్ క్లబ్, శ్రీ ధర్మ శాస్త్ర సన్నిధానం ట్రస్ట్, బిజీర్ ఫౌండేషన్, మదర్స్ లవ్ ఫౌండేషన్, జిల్ ఫౌండేషన్, మదర్స్ హెల్పింగ్ సొసైటీ, ఆపద్బాన్ధవ ఫౌండేషన్, ప్రాణధాత ఫౌండేషన్, న్యూ శ్రీకాకుళం రక్త నిధి, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్, లైన్స్ రక్త నిధి, విజయశ్రీ రక్తనిది, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి వీరందరికీ సహకరిస్తున్న ఉర్లం. శివతేజ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా స్వచ్ఛంద సంస్థలు తమ బాధ్యను నిర్వహించడం గొప్పవిషయమని అన్నారు. ప్రతీ ఒక్కరూ రక్తధానం పై అవగాహన ఉండాలని, అప్పుడే దాని ప్రాముఖ్యతెంతో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

### శ్రీ సత్యసాయి మందిరంకు

## శాంతి రధం బహుకరణ



**పాలకొండ, మే 14, మేజర్‌న్యూస్:** నగరపంచాయతీ కి చెందిన 15 వ వార్డు కౌన్సిలర్ తుమ్మగుంట అనూష శంకర్రావు కుమారుడు డాక్టర్ గోపీనాథ్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ సత్యసాయి మందిరానికి నాలుగు లక్షల రూపాయలు విలువ గల శ్రీసత్య శాంతిరథం ను బహుకరించారు.ఈ రధంను ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధరావు, దవాళేశ్వర రావు, నగర పంచాయతీ కౌన్సిలర్లు కడగల రమణ, కొంచడ అరుణ్ కుమార్, కోడెం విజయ కుమార్, టేకి రామకృష్ణ, దుంపల చిన్ని పాల్గొన్నారు.

### నాయకులు, కార్యకర్తలకు

## కృతజ్ఞతలు తెలిపిన కన్వీనర్ మధు

### - ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి ఎంతో కష్టపడి పనిచేశారు

### - మండల టిడిపి కన్వీనర్ మధుసూదనరావు



**గరుగుబిల్లి, మే 14, మేజర్‌న్యూస్:** ఎన్నికలు ప్రక్రియ ప్రారంభమైన దగ్గర నుండి తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచే శారని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ అక్కేన మధుసూదనరావు అన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయిన గడిచిన రెండు నెలలుగా మండలంలోని 25 పంచాయతీలలో వివిధ హెూదాలలో ఉన్న టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, టిడిపి -బిజెపి -జనసేన కుటుంబ సభ్యులు అందరు అహెూరాత్రులు కూటమి అభ్యర్థుల తరపున ఎంతో కష్టపడి పనిచేశారన్నారు. కూటమి అభ్యర్థులైన తోయక జగదీశ్వరి, కొత్తపల్లి గీత తరపున ఎన్నికల్లో కష్టపడి పని చేయడంతో పాటు కష్టపడి, మీవిలువైన సమయాన్ని వెచ్చించి ,అన్నివిధాలా సహకారాన్ని అందించి, గరుగుబిల్లి మండలంలో తెలుగుదేశం, జన సేన ,బిజెపి, పార్టీలను పూర్వ వైభవానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి టిడిపి కన్వీనర్ మధుసూ దనరావు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుంచి మలేరియా మందు పిచికారి

### : డిఎంహెచ్ఓ

**పార్వతిపురం రూరల్, మే 14, మేజర్‌న్యూస్:** జిల్లాలో దోమల మందు పిచికారి తొలి దశ బుధవారం నుండి జరుగునుందని డి ఎం హెచ్ ఓ కే విజయ పార్వతి తెలిపారు.మొదటి విడత దోమల మందు పిచికారీ(స్ప్రేయింగ్) జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. 15 వ తేది నుండి మలేరియా ప్రభావిత గ్రామాల్లో దోమల నివారణ మందు ఇంటింటికీ స్ప్రేయింగ్ చేయించడం జరుగుతుందని వచ్చే నెల ఆఖరి వరకు కొనసాగుతుందన్నారు. స్ప్రేయింగ్ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారులు చొరవ తీసుకొని సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ ఆ యా గ్రామాల్లో శత శాతం స్ప్రేయింగ్ జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రజలకు స్ప్రేయింగ్ నిర్వహణపై కనీసం రెండు,మూడు రోజులు ముందుగానే సమాచారం ఇవ్వాలన్నారు.స్ప్రేయింగ్ ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం డిఎంఓ జగన్మోహన్ జిల్లా లో స్ప్రేయింగ్ కొరకు ఎంపిక కాబడిన 401 గ్రామాల్లో ముందుగా వేసిన



ప్రణాళిక ప్రకారం ఇంటింటికీ ఐఆర్ఎస్ స్ప్రేయింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ ఉంటుందని క్షేత్ర స్థాయి సిబ్బందితో సమర్థవంతంగా నిర్వహించి జిల్లాలో మలేరియా నియంత్రణకు కృషి చేయాలన్నారు.

### నియోజకవర్గం ప్రజలందరికి

## హృదయపూర్వక ధన్యవాదాలు: శంబంగి



**బొబ్బిలి, మే 14, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల్లో బొబ్బిలి నియోజకవర్గంలో తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బొబ్బిలి ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు మంగళ వారం క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎండను, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పార్టీ కోసం కృషి చేసిన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు, సోషల్ మీడియాకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యంగా నన్ను ఆదరించి నా గెలుపును తమ గెలుపుగా భావించి నాకు ఓటు వేసిన ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను శంబంగి చెప్పారు.

## పెరిగిన ఓటింగ్ సరళి


### ఓట్ల శాతం పెరగడంతో ఇరు పార్టీల్లోనూ ఉత్కంఠ



**పూసపాటిరేగ, మే 14, మేజర్‌న్యూస్:** నెల్లిమర్ల నియోజకవర్గంలో ఓటింగ్ సరళి అనూహ్యంగా పెరగడంతో ఇరు పార్టీలోనూ ఉత్కంఠ నెలకొంది. నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 213551 కాగా 179643 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంటే 84.12 శాతం రికార్డ్ స్థాయిలో నమోదు కావడం గమనార్హం. విజయనగరం జిల్లా మొత్తం మీద 9 నియోజకవర్గాలు ఉండగా జిల్లాలో ఓటింగ్ సరాసరి 68.16 శాతం కాగా గజపతినగరం నియోజకవర్గం 85.16 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, నెల్లిమర్ల నియోజకవర్గం లో 84.12 శాతంతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఓటర్లు కనీవినీ ఎరుగని రికార్డ్ స్థాయిలో ఓటింగ్ వేయడంతో వైకాపా, జనసేన కూటమి పార్టీల అభ్యర్థులు పంతు పట్టనిదిగా మారింది. రికార్డు స్థాయిలో ఓటింగ్ సరళి ఎవరు కొంప ముంచుతుందోనని ఒకపక్క ఆయా పార్టీలకు చెందిన వారు అంచనాలు వేసుకుంటున్నారు. నెల్లిమర్ల పట్టణ ప్రజల మాత్రం 81.13 శాతం మేర ఓటింగ్ వేయగా కొంతమేర ఓటింగ్ సరళి కాస్త తగ్గిన గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం అత్యధికంగా 96 శాతంవరకు ఓటు హక్కును వినియోగించుకున్నారంటే ఓటర్ల చైతన్యం మరింత పెరిగినట్లేనని ఆయా పార్టీలకు చెందిన వారు చెబుతున్నారు. పూసపాటిరేగ మండలంలోని గుంపాంలో అత్యధికంగా 96.51 శాతం నమోదయింది.మొత్తం ఓటర్లు1924 మంది కాగా1857 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారంటే ఓటర్ల చైతన్యం వెల్లువిరిసిందని చెప్పవచ్చును. అదే విధంగా నెల్లిమర్ల మండలంలోని కోరాడ పేటలో 485 ఓట్లకు గాను 463 ఓటు హక్కును వినియోగించుకోగా 95.46 శాతం కాగా, మల్యాడలో 1162 ఓట్లకు గాను 1110 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 95.52 శాతంగా నమోదయింది. అదేవిధంగా అలుగోల్లో కూడా 765 ఓట్లకు గాను 729 మంది ఓటు హక్కును వినియోగించుకొని 95.29 శాతంగా నమోదు కావడంతో ఓటర్లలో చైతన్యం పెరగడంతో అభ్యర్థులు పెరిగిన ఓటింగ్ సరళి ఎవరికి లాబిస్తుందనేది అంచనాలు వేసుకుంటున్నారు. మరి రెట్టింపు ఉత్సాహంతో ఓట్లు రికార్డు స్థాయిలో వేయడంతో అభ్యర్థుల భవితవ్యం ఎవరికి లభిస్తుందనేది జూన్ 4 ఫలితాల్లో తేలు పోనున్నది.

## స్వచ్ఛందంగా ఓటింగ్‌లో పాల్గొన్న ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

### నియోజకవర్గ శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి



**విజయనగరం టౌన్, మే 14, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన, ప్రభుత్వ సంక్షేమ పథకాలు చూసి ప్రజలు స్వచ్ఛందంగా ఓటింగ్ లో పాల్గొన్నారు అని, పార్టీ పరంగా ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని విజయనగరం నియోజకవర్గ శాసనసభ్యులు, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. మంగళవారం సాయంత్రం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో లంచగొండితనం లేని విధానాన్ని గమనించి, మేనిఫెస్టోను ఆమోదించి నందు వల్లే పోలింగ్ సరళి పెరిగిందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. చంద్రబాబు గత పరిపాలన, మోసపూరిత వాగ్దానాలు,2014 లో మేనిఫెస్టో అమలు చేయని విధానం ప్రజలందరూ గుర్తు చేసుకున్నారు అని అన్నారు. 2019 సంవత్సరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోను అమలు చేసిన విధానం, ప్రజా సంక్షేమ పాలనను చూసి ప్రజలు తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు. విజయనగరం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చూస్తే 8 నియోజకవర్గాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు. విజయనగరం నియోజకవర్గ శాసనసభ స్థానానికి గాను తనకు, విజయనగరం పార్లమెంటు స్థానానికి బెల్లాన చంద్రశేఖర్ గారికి మంచి మెజార్టీ వస్తుందని అన్నారు. 2019 ఎన్నికలలో ఎలా విజయకాశలు లభించాయో, అదే ఉత్సాహంతో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించారని అన్నారు. కరోనా సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ ప్రజలకు అండగా నిలబడ్డారని అన్నారు. పట్టణంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు, నగర సుందరీకరణ, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేందుకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. వాలంటరీ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవలందించడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చిన అంశం అని అన్నారు. మరలా రాష్ట్రంలో సుపరిపాలన తెచ్చేందుకు ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఓటు ద్వారా మద్దతు తెలియజేశారని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన చూసి ఎన్నికలలో ఓడిపోతామనే భయంతో, జగన్ను ఎదిరించే సాహసం చేయలేక కూటమిగా ఏర్పడ్డారని అన్నారు. కూటమిలో కూడా సమన్వయ లేకపోవడం ప్రజలందరూ గమనించారని అన్నారు. కూటమి దిగజారుడు రాజకీయాలు చేశారని అన్నారు. అన్ని వ్యవస్థలను మేనేజ్ చేసే చంద్రబాబు ఎన్నికల ఏజెంట్ల గుర్తింపు కార్డులను కూడా పసుపు రంగులో వచ్చే విధంగా ఎన్నికల అధికారులను ప్రలోభాలకు గురి చేయడం సరికాదన్నారు. ఓటర్లను ఆకట్టుకోవడానికి ఇలాంటి చేష్టలు చేపట్టడం ప్రజలందరూ గమనించారని అన్నారు. ఎన్నికలలో విజయనగరం కార్పొరేషన్ పార్టీ కార్పొరేటర్లు, మండల పరిషత్ నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళలు, పార్టీ యువత అందరూ సమన్వయంతో ఈ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలుకు తావు ఇయ్యకుండా, ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు చేసిన కృషి ఎంతైనా అభినందనీయం అన్నారు. విలేకరుల సమావేశంలో పార్టీ జోనల్ ఇన్చార్జులు, పార్టీ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, ఆయా విభాగాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూముల్లో ఈవీఎంలు భద్రం

### మూడంచెల భద్రత ఏర్పాటు



**శ్రీకాకుళం, మే 14, మేజర్‌న్యూస్:** ఓటింగ్ ముగియడంతో శ్రీకాకుళం జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలన్నింటినీ భారీ పోలీసు భద్రత మధ్య శివాని ఇంజనీరింగ్ కళాశాలలో భద్రపరిచారు. జిల్లా ఎన్నికల పరిశీలకులు శేఖర్ విద్యార్థి, కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆర్వోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల సమక్షంలో మంగళవారం ఉదయం వాటికి సీళ్లు వేశారు. మూడంచల భద్రత వ్యవస్థను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈవీఎంలు నిక్షిప్తం చేసిన స్ట్రాంగ్ రూముల వద్ద ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసు (ఐటీబీపీ) కేంద్ర భద్రతా దళాలు పహారా కాయనుండగా, దాన్ని వెలుపుల వైపు రాష్ట్ర రిజర్వ్ పోలీస్ దళాలు బందోబస్తు నిర్వహిస్తాయి. కళాశాల చుట్టుపక్కల మరో బృందం షిఫ్టుల వారిగా విధులు నిర్వహిస్తాయి. ఇలా మూడు అంచుల భద్రత వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది కాకుండా 24-7 సీసీ కెమెరాలు నిఘాతో పాటు రికార్డింగ్ కూడా చేస్తాయి. ఓటింగ్ పక్రియ ముగియగానే సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సీల్ చేసిన ఈవీఎంలు,. వీవీప్యాట్‌లు జీపీఎస్ అనుసంధానం చేసిన ట్రాకింగ్ వాహనాలలో చిలకపాలెం చేరుకోగా వాటిని అభ్యర్థుల సమక్షంలో లెక్కింపు కేంద్రమైన శివాని ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్‌రూమ్‌లో చేర్చారు. మంగళవారం వాటికి సీళ్ళు వేశారు. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనుంది. కౌంటింగ్ పూర్తయ్యే వరకు ఈవీఎంలు, వీవీప్యాట్‌ల భద్రతపై ఏవైనా సందేహాలు ఉంటే తమను సంప్రదించవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. కార్యక్రమంలో మరో ఎన్నికల పరిశీలకులు సందీప్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, టెక్కలి ఆర్ఓ నూరుల్ కమర్, శ్రీకాకుళం కార్పొరేషన్ కమిషనర్ తమీమ్ అన్సారియా, జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

### భక్తి శ్రద్ధలతో పాండ్రంగి జెట్లమ్మ తల్లి

## అమ్మవారి ఆలయ మూడువ వార్షికోత్సవం

### ఊరీ పండగ మాదిరిగా తరలివచ్చిన భక్తులు.



పద్మనాభం మే 14, మేజర్ న్యూస్: మండలంలో పాండ్రంగి గ్రామంలో పంటపొలాల మద్య కొలువుదీరిన జెట్లమ్మతల్లి అమ్మవారి ఆలయ మూడువ వార్షికోత్సవంను ఆలయ ట్రస్ట్ చైర్మన్ రాజాసాగి పవనకుమార్ వర్మ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గత మూడు రోజుల నుండి జరుగుతున్న ఈ వార్షికోత్సవం నేడు పూర్ణాహుతితో ముగిసింది. ఈ సందర్భంగా చైర్మన్ , ట్రస్ట్ సభ్యులు అమ్మవారికి విశేష పూజలు చేసారు. అయితే ఈ ఉత్సవానికి గ్రామ ప్రజలు ఊరీ పండగ మాదిరిగా తరలివచ్చి అమ్మవారికి పసుపు,కుంకుమలతో ప్రత్యేక పూజలు చేసి, తలనీలాలు అర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాండింది. అయితే గ్రామ ప్రజల సహాయంతో వచ్చే ఏడాది ఊరీపండగ చాటింపు చేస్తారని ఆలయ ట్రస్ట్ చైర్మన్ పవనకుమార్ వర్మ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ మాజీ చైర్మన్ దేముడుబాబు, నాయకులు రవిబాబు, కొసర అప్పలనాయుడు,అముజూరి అప్పారావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### జి.మాడుగుల పోలీసు సర్కిల్‌లో

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు..

### ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసు కోలేదు

### ఫలితాలు వచ్చేవరకు ఎలాంటి విద్వేషాలు వద్దు

### జి.మాడుగుల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్..




జి.మాడుగుల. మే 14 మేజర్ న్యూస్ .అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల పోలీస్ సర్కిల్ పరిధిలోని మూడు మండలాల్లో ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రశాంతంగా నిర్వహించామని జి.మాడుగుల పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ అన్నారు.మంగళవారం నాడు పత్రిక విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ ,ఏఎస్పీ ఆదేశాలు సూచనలతో మూడు పోలీసు స్టేషన్ లో ఎక్కడ ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రతీ ఒక్కరూ నిర్భయంగా ఓట్లు వినియోగించేందుకు పూర్తిగా స్వేచ్ఛ కల్పించే విదంగా ఏర్పాట్లు, మూడు మండలాల్లో ఎస్సైలు పూర్తిగా నిఘా ఏర్పాటు చేశారని. పోలింగ్ ముందు రోజు నుండి ఎన్నికల పూర్తి అయ్యేవరకు గస్తీ ఏర్పాటు చేస్తూ..పహారా నిర్వహించారని తెలిపారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఈసారి ఎన్నికల్లో జరిగినంత పోలింగ్ శాతం ఎప్పుడూ లేదని ఈసారి పోలింగ్ ఎక్కువగా నమోదు అయ్యింది. మూడు మండలాల్లో పోలింగ్ సరళి ఈ విదంగా ఉంది. జి.మాడుగుల మండలం లోని 43789 ఓటర్లు గాను 29026 ఓట్లు పోలయ్యాయి(47.35శాతం) ముంచంగిపుట్టు మండలం లోని 37719 ఓటర్లు గాను 26645 ఓట్లు పోలయ్యాయి(70.64 శాతం)పెదబయలు మండలం లోని 41968 ఓట్లు గాను 27710 ఓట్లు పోలయ్యాయి.(66.05శాతం)నమోదు అయ్యింది. ఇంత ఓటింగ్ శాతం పెరగటానికి అన్ని గ్రామాల్లో ఓటు హక్కును వినియోగించేల ప్రతి ఒక్కరికీ అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మూడు మండలాల్లో ఇంత ప్రశాంతంగా జరగడానికి ముగ్గురు ఎస్సైలు బాగా పనిచేశారని అభినందించారు. ప్రతిష్టాత్మక గ్రామాల్లో కూడా నిర్భయంగా ఓట్లు వేయడం అభినందనీయమని అన్నారు.అలాగే జూన్ 4 వ తేదీ వరకు ఎన్నికల ఫలితాలు వస్తాయని అప్పటివరకు జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి విద్వేషాలు జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల ఎస్సై శ్రీనివాస్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అద్వాన స్థితిలో హాస్టల్ రోడ్డు



ఆనందపురం మే 14మేజర్ న్యూస్ ,ఆనందపురం మండలం శ్రమజీవుల కాలనీ, బాలికల వసతి గృహం రోడ్ చాలా అధ్వానంగా తయారయింది అధికారులు రోడ్డు నిర్మిస్తామని చెప్పి 8 నెలల క్రితం సుమారు 8 లక్షల రూపాయలు కేటాయించి గ్రావెల్ మట్టి పోసి పనులను గాలికి వదిలేసారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలనీవాసులు మురుగు నీరు పోవడానికి కాలువ లేకపోవడంతో రోడ్డుపైనే మురుగు కూపంగా తయారయింది.రోడ్డు వేయడానికి ముందే వర్షపు నీరు మురుగునీరు పోవడానికి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్డు అద్వానంగా తయారయింది ఈ విషయమై అనేకసార్లు అధికారులకు చెప్పినప్పటికీ కూడా పనులు ముందుకి కదలడం లేదని కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న రోడ్ల పరిస్థితి ఎట్లా ఉంటే దూర ప్రాంతాల్లో ఉన్న రోడ్లను వీరు ఎలా బాగు చేస్తారని స్థానికులు మండిపడుతున్నారు. అలాగే ఈ రోడ్డు గుండా బాలికలు వసతి గృహానికి వెళ్లాలి అనేకసార్లు బాలికలు ఈ రోడ్డుపై ప్రమాదానికి గురైనప్పటికీ కూడా అధికారులు మాత్రం రోడ్డుపై శ్రద్ధ చూపలేదు. ఇప్పటికైనా మండల అధికారులు అద్వానంగా ఉన్న ఈ రోడ్డుని మరమ్మతులు చేసి రోడ్డు నిర్మించాలని శ్రమజీవుల కాలనీ వాసులు, హాస్టల్ విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### ఓటు వేసి ప్రతి ఒక్కరికి

## కృతజ్ఞతలు తెలిపిన అవంతి



భీమునిపట్నం, మే 14, మేజర్ న్యూస్ : 13.5.2024 జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భీమిలీ నియోజకవర్గంలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఎండను, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పార్టీ కోసం కృషి చేసిన భీమిలి నియోజకవర్గం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ముఖ్యంగా నన్ను ఆదరించి నా గెలుపును తమ గెలుపుగా భావించి నాకు ఓటు వేసిన ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు భీమిలి వై. కా. పా. అభ్యర్థి అవంతి శ్రీనివాసరావు.

# ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు కృషి చేసినవారందరికీ ధన్యవాదాలు

### స్ట్రాంగ్ రూములలో ఇవిఎంలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. విజయ సునీత

పాడేరు, మే 14,మేజర్ న్యూస్:గత కొంతకాలంగా ఎన్నికల విధులలో నిమఘ్నమైన వివిధ కేడర్లకు చెందిన అధికారులు, సిబ్బందితో పాటు నిన్న (సోమవారం) జరిగిన పోలింగులో పాల్గొన్న పోలింగ్ అధికారులు, సిబ్బంది అత్యంత బాధ్యతతో, పారదర్శకంగా విధులు నిర్వహించి జిల్లాలో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తిసుకొన్న పోలీస్ శాఖ వారికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా నిర్వహించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. విజయ సునీత పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన రిటర్నింగ్ అధికారులు, క్రింది స్థాయి సిబ్బంది నుండి జిల్లా స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరికీ కలక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాడేరు, అరకు వ్యాలీ నియోజకవర్గాలకు సంబంధించిన ఇవిఎంలు సురక్షితంగా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి చేరుకున్నాయని, ఎన్నికల సాధారణ పరిశీలకులు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికార్లు, సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిదుల



సమక్షంలో స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచి సీలు వేయడం జరిగిందని, స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామికి సంప్రోక్షణ ప్రత్యేక పూజలు




గాజువాక, **మే 14 మేజర్‌న్యూస్:**జీవీఎంసీ పరిధి 65 వ వార్డు వాంబే కాలనీలో ఉన్న వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరిగి మండల దీక్ష పూర్తయిన సందర్భంగా స్వామివారి సంప్రోక్షణ పూజలు, 108 కలాసాలతో అభిషేకాలు,ప్రత్యేక హోమములు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దొడ్డి రమణ నేతృత్వంలో మామిడి తోట వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు రమణానంద స్వామి వారిచే ప్రత్యేక హోమాలు అర్చనలు ప్రత్యేక పూజా కార్యక్రమం చేశారు. వికాస్ నగర్ రామాలయం నుంచి వాంబే కాలనీ వెంకటేశ్వర స్వామి సన్నిధి వరకు కలశాలతో ఊరేగింపుగా వచ్చి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో విల్లూరి శ్రీనివాసరావు, మిత్తనీ అప్పల రెడ్డి , పెంటకోట వెంకట నాగేశ్వరరావు , గొల్లపల్లి రాంబాబు, గోవింద్, పందురి రామారావు, గోవింద్, పందూరి సత్యవతి, గౌరుసు రామలక్ష్మి, తిప్పల స్వాతి, పప్పుల పుష్ప,బొబ్బిలి స్వాతి,పద్మ, రత్నం, చిన్నమ్మలు,పద్మ,శరగడంసావిత్రి, లక్ష్మి, నాగమణి, వరలక్ష్మి,కవిత, అరుణ, సరోజినీ ,వరలక్ష్మి , బాదీ లక్ష్మి,వెంకటలక్ష్మి , కనక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ లో ఇవిఎంలు జర భద్రం

పాడేరు, మే 14,మేజర్ న్యూస్:జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎం. విజయ సునీత, ఎన్నికల సాధారణ పరిశీలకులు కె. వివేకానందన్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇవిఎంలను స్ట్రాంగ్ రూమ్ ల్లో జర జాగ్రత్త భద్రపరిచి సీలు చేశారు. ఈ కార్యక్రమానికిపాడేరు రిటర్నింగ్ అధికారి జెసి భావన వశిష్ఠ్,





అరకు రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీఒ వి. అభిషేక్ , అధికార్లు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను సస్పెండ్ చేయాలి

### రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్. నర్సీపట్నం

అర్బన్ మే 15 మేజర్ న్యూస్: నర్సీపట్నం నియోజకవర్గంలో అధికార పార్టీకి రౌడీలకు . రౌడీ షీటర్స్. గంజాయి స్మగ్లర్స్ కు అండగా నిలుస్తున్న నర్సీపట్నం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతి కుమార్ ను సస్పెండ్ చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ బాబు డిమాండ్ చేశారు. ఎన్నికల విధులలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికార పార్టీకి అండగా నిలిచారని ఓటర్లకు ఇబ్బందులు కలిగిస్తూ రౌడీయిజం చేస్తున్న బయట ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తులను ప్రోత్సహిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిపించాల్సిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతి కుమార్ వారికి అండగా నిలిచారని విమర్శించారు. ఎన్నికలు కమిషన్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ చేస్తే ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోమని తెలియజేస్తే. ఉన్నతాధికారులను కూడా తప్పుతోవ పట్టించి అధికార పార్టీకి కొమ్ము కాసారని రౌడీలకు.. రౌడీ షీటర్లకు. గంజాయి స్మగ్లర్లకు అండగా నిలిచి ఓటర్ లను భయభ్రాంతులకు గురి చేశారని ఆయన తెలిపారు. ఓటర్ లను ప్రశాంతంగా ఓటు వేయకుండా ఆడపిల్లలను వేధిస్తున్నారని. ఓటర్ల చేతిలో నుండి స్లిప్పులను లాక్కొని భయభ్రాంతులకు గురిచేసి ఓటు వేయకుండా చేయాలనే ప్రయత్నాలు చేశారని అన్నారు. పై



అధికారుల నుండి రౌడీ మూకలపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చినప్పటికీ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాంతి కుమార్ పట్టించుకోలేదని. నర్సీపట్నంలో రౌడీలు జీపు. బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నారని ఎన్నికకు విఘాతం కలిగిస్తున్నారని ఫోటోలు తోసహా కంప్లైంట్ చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఎన్నికల కమిషన్ డిజిపి డిఐజి కు ఆధారాలతో కంప్లైంట్ చేస్తామని విజయ్ అన్నారు. త్వరలో తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని అన్నారుదేశ విదేశాల నుండి యువత ఎక్కువగా ఓటు హక్కును వినియోగించుకున్నారని ప్రజల్లో ఓటు హక్కు విలువ తెలుసుకొని ప్రస్తుత ప్రభుత్వాన్ని సాగనంపడానికి యువత తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే నర్సీపట్నంలో రౌడీయిజం గంజాయి లా అండ్ ఆర్డర్ కు విగాతం కలిగించే వ్యక్తులను జైలుకు పంపిస్తామని ఆయన అన్నారు.

## మే 19, 20, 21 తేదీలలో రక్తదాన శిబిరం

### గిరిజనులలో రక్త కొరత పరిష్కారానికి చర్యలు

### సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి

పాడేరు,మే 14, మేజర్ న్యూస్:గిరిజనులలో రక్త కొరత సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటున్నామని, అందులో భాగంగా మోదకొండమ్మ పండుగ సమయంలో మే 19, 20, 21 తేదీలలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని సబ్ కలక్టర్ ధాత్రి రెడ్డి ప్రకటించారు. ఈ రక్తదాన శిబిరం ఆ తేదీలలో పాడేరు సబ్ కలక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తామన్నారు. ప్రతి రక్తదానం మూడు ప్రాణాలను కాపాడగలదని, అందువలన అందరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ప్రతి ఏటా మన ప్రాంతంలో రక్త కొరత వలన అత్యవసర వైద్య సేవలు ప్రభావితమవుతున్నాయని, మోదకొండమ్మ పండుగ సమయంలో మన సముదాయమంతా ఒక్కటిగా చేరి గొప్పగా వేడుకలను జరుపుకుంటున్న సమయంలో, జీవనదానం అందించడానికి ఆశక్తి గల రక్తదాతలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సబ్ కలక్టర్ కోరారు. వివరాలకు 94409 33450 నంబర్లో సంప్రదించవచ్చన్నారు.






## పీలా వెంకట జగ్గారావు మృతి



అనకాపల్లి, మే 14, మేజర్ న్యూస్: అనకాపల్లిలో ప్రముఖ వ్యాపారవేత్త పీలా వెంకట జగ్గారావు కన్నుమూశారు. గవరపాలెంలోని ఆయన స్వగ్రామంలో మంగళవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన పెద్ద కోడలు లక్ష్మి సౌజన్య 81 వ వార్డు కార్పొరేటర్ గా వ్యవహరిస్తున్నారు. లిక్కర్ వ్యాపారంలో జగ్గారావు అందేవేసిన చేయి. ఆయన మూలంగా అనేకమంది వ్యాపార రంగంలో అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడ్డారు. 1994లో అనకాపల్లి కాంగ్రెస్ పార్టీ శాసన సభ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ గా పనిచేశారు. ఆయన హయాంలో ఆలయం అభివృద్ధి చెందింది. ఆయన మరణవార్త తెలిసి గవరపాలెంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పలువురు ప్రముఖులు ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థి మలసాల భరత్ కుమార్, కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ, దాడి వీరభద్రరావు కుటుంబసభ్యులు, రాజకీయాలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, పీవీజేఆర్ అభిమానులు తదితరులు పాల్గొని మంగళవారం మధ్యాహ్నం ఆయన అంతిమ యాత్ర నిర్వహించారు.



### గ్లోబల్ బిజినెస్ యాక్సిలరేటర్ ప్రకటించిన అమెజాన్

విశాఖపట్నం:- వినియోగదారుల ఉత్పత్తుల రంగంలో స్టార్టప్‌ల కోసం గ్లోబల్ బిజినెస్ యాక్సిలరేటర్ అయిన ప్రొపెల్ యొక్క నాల్గవ సీజన్‌ను ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా ఈరోజు ప్రకటించింది. అభివృద్ధి చెందుతున్న భారతీయ బ్రాండ్‌లు మరియు స్టార్టప్‌లు ఈ-కామర్స్ ఎగుమతులను ఉపయోగించి ప్రపంచవ్యాప్తంగా కస్టమర్‌లను చేరుకోవడానికి పూర్తిస్థాయి మద్దతును అందించడానికి తీర్చిదిద్దబడిన వినూత్నమైన ప్రోగ్రామ్ ఇది. ప్రొపెల్ ఎస్4 అంతర్జాతీయ మార్కెట్‌లలో 50 స్టార్టప్‌ల ప్రారంభానికి మద్దతు ఇస్తుంది మరియు భారతదేశం నుండి గ్లోబల్ బ్రాండ్‌లను సృష్టించనుంది. దీనిలో పాల్గొనే స్టార్టప్‌లు ఏ డబ్ల్యు ఎస్ యాక్టివేట్ క్రెడిట్‌లు, ఆరు నెలల ఉచిత లాజిస్టిక్స్ మరియు అకౌంట్ మేనేజ్‌మెంట్ సపోర్ట్, అలాగే టాప్ 3 విజేతల కోసం అమెజాన్ నుండి ఎస్ 100 కే గ్రాంట్‌తో సహా ఎస్ 1.5 మిలియన్లకు పైగా విలువైన మొత్తం రివార్డ్‌లను గెలుచుకుంటాయి. పాల్గొనే స్టార్టప్‌లు భారతీయ ఆదాయ-ఆధారిత ఫైనాన్సింగ్ సంస్థలైన క్లబ్, వెలాసిటీ మరియు గెట్‌వాన్టేజ్‌లతో కనెక్ట్ అవ్వడానికి కూడా అమెజాన్ సహాయం చేస్తుంది, ఇవి పాల్గొనే స్టార్టప్‌లకు తమ వ్యాపారాన్ని విస్తృత స్థాయిలో విస్తరించడానికి క్యూరేటెడ్ ఆఫర్‌లను అందిస్తాయి.

ప్రోగ్రామ్ కోసం అప్లికేషన్‌లు ఈరోజు తెరవబడతాయి మరియు జూన్ 14, 2024న ముగుస్తాయి. ఇది డెమో-డే తో ముగుస్తుంది, దీనిలో పాల్గొనేవారు తమ వ్యాపార ప్రతిపాదనలను ప్రముఖ విసి సంస్థలకు అందించడానికి మరియు వారి కార్యకలాపాలను విస్తరించడానికి నిధులను పొందే అవకాశాన్ని పొందుతారు. ప్రొపెల్ ఎస్4లో భాగంగా, అమెజాన్ లీడర్‌లు, విసి భాగస్వాములు మరియు సీనియర్ ఇండస్ట్రీ లీడర్‌లతో కూడిన మెంటార్‌షిప్ బోర్డును అమెజాన్ ఏర్పాటు చేసింది, వారు అభివృద్ధి చెందుతున్న బ్రాండ్‌లతో కలిసి పనిచేయటం తో పాటుగా , వారికి తగిన వనరులు, 1:1 మెంటార్‌షిప్ మరియు వర్క్‌షాప్‌లను గ్లోబల్ డిమాండ్ ప్యాటర్న్‌లు మరియు ఈ-కామర్స్ ద్వారా విజయవంతమైన ఎగుమతుల వ్యాపారం నిర్మాణం పై తగిన పరిజ్ఞానం అందిస్తారు.

### నిక్కిల్ అద్వానీ రాబోయే సిరీస్ 'ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్'లో

### ఆర్ జె మలిష్కా, రాజేష్ కుమార్, కేసీ శంకర్

విశాఖపట్నం: ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న షో "ఫ్రీడం ఎట్ మిడ్‌నైట్"కి కొత్త తారాగణం జోడింపులను సోనీ ఎల్ ఐ వి , ఎమ్మే ఎంటర్‌టైన్‌మెంట్ ప్రకటించాయి. ఈ పొలిటికల్ థ్రిల్లర్‌లో సరోజినీ నాయుడుగా మలిష్కా మెండోన్సా, లియాఖత్ అలీఖాన్‌గా రాజేష్ కుమార్, వి.పి మీనన్ గా కె.సి.శంకర్ నటిస్తున్నారు. సరోజినీ నాయుడు, వీపీ మీనన్, లియాఖత్ అలీ ఖాన్ స్వాతంత్ర్య పోరాట శకంలో కీలక వ్యక్తులు. ప్రముఖ మహిళా పోరాట యో ధురాలు సరోజినీ నాయుడు భారతదేశ విముక్తి కోసం పోరాటం చేశారు. ఆమె తన కవిత్వం, పోరాటపటి మకు ప్రసిద్ధి చెందారు. రాజ్యాంగ సలహాదారుగా మీనన్ స్వతంత్ర భారతదేశంలో సంస్థానాలను విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ముహమ్మద్ అలీ జిన్నా సన్నిహితుడు లియాఖత్ విభజన చర్చల సమయంలో కీలక నేతగా ఉన్నప్పటికీ ప్రధానమంత్రిగా విషాదకరమైన ముగింపును చవిచూశారు. వీరిలో ప్రతి ఒక్కరూ భారతదేశం మరియు పాకిస్తాన్ రాజకీయ యవనికలపై శాశ్వత ప్రభావాన్ని చూపించారు.సరోజినీ నాయుడు పాత్ర గురించి మలిష్క మాట్లాడుతూ, "ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్‌లో నైటింగేల్ ఆఫ్ ఇండి యా సరోజినీ నాయుడు పాత్రను పోషించడం నాకు నిజంగా గర్వకారణం అన్నారు. ఆమె పాత్రను పోషించడం ఒక సవాలు మరియు గౌరవం. ఎందుకంటే నేను ఆమె గురించి చదివాను. మా డైరెక్టర్‌తో ఆమె గురించి చర్చించా ను. ఎటువంటి పరిమితులకు లోనుకాని భారతదేశ ఆధునిక మహిళలకు ఆమె నిజమైన ప్రాతినిధ్యం అని నేను భావిస్తున్నాను. ఆమె ప్రముఖ కవయిత్రి. స్వాతంత్ర్య సమరయోధురాలిగా మాత్రమే కాకుండా రాజకీ యాల్లో మహిళలకు బాటలు వేసింది. మన దేశ చరిత్రలో అటువంటి పరివర్తన సమయంలో ఆమె పాత్ర సంక్లిష్టతలను లోతుగా పరిశీలించి, ఆమె ప్రయాణాన్ని అర్థం చేసుకోవడం మనోహరమైనది. ఈ సిరీస్‌లో భాగమవ్వడం అనేది కాలక్రమేణా వెనక్కి వెళ్లి చరిత్రను దాని ముడి రూపంలో అనుభవించడం లాంటిది" అని అన్నారు.రాబోయే సిరీస్ 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్'లో లియాఖత్ అలీ ఖాన్ పాత్ర కోసం సిద్ధం కావడం గురించి రాజేష్ శర్మ మాట్లాడుతూ, "లియాఖత్ అలీ ఖాన్ పాత్రలో లీనమవడం నా కెరీర్‌లో కీలకమైన క్షణం.

### ట్రైనీ ఐపీఎస్, పోలీస్

### ఎన్నికల పరిశీలకులను సన్మానించిన జిల్లా ఎస్పీ.




అనకాపల్లి, మే 14, మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ లు వారి ఆధ్వర్యంలో నేషనల్ పోలీస్ అకాడమీ చెందిన 9 మంది ట్రైనీ ఐపీఎస్ అధికారులు, భూటాన్, మాల్దీవ్స్ దేశాలకు చెందిన అధికారులు అనకాపల్లి జిల్లాలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల బందోబస్తు విధులు, భద్రత ఏర్పాట్లు, ఎన్నికల నియమావళి తదితర అంశాలపై వీరు ఈ నెల 8 వ తేది నుండి 13 వరకు అనకాపల్లి జిల్లా పరిధిలో జరిగే ఎన్నికల ప్రక్రియ ప్రత్యక్షంగా పాల్గొని అవగాహనపొందారని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ పూర్తి అయ్యి అధికారులు తిరిగి వెళుతున్న సందర్భంగా సన్మాన కార్యక్రమం జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో బందోబస్తు విధులలో భాగంగా పోలింగ్ రోజు జరిగే వివిధ బందోబస్తు ఏర్పాట్లను గమనించి, నేర్చుకున్నారన్నారు. బలగాల సమీకరణ, మోహరింపు, భద్రత సమస్యలను పరిష్కరించడం, సివిల్, పోలీస్ పరిపాలన సమర్థవంతంగా నిర్వహించడం వంటి విషయాలుతో పాటు జిల్లా పోలీసులు, పారా మిలటరీ దళాలతో కవాతు నిర్వహించడం, సెక్టర్ మొబైల్, ఫ్లయింగ్ స్క్వాడ్, నిఘా బృందాలతో పని చేయడం, కంట్రోల్ రూమ్, చెక్ పోస్ట్ లను, పోలింగ్ బూత్, కౌంటింగ్ సెంటర్, ఈవీఎం నిల్వ కేంద్రాలను సందర్శించడం, ఎన్నికల అబ్జర్వర్, వ్యయపరిశీలక అధికారులతో సమావేశం అయ్యి విలువైన సలహాలు, సూచనలు పొందారు. 2024 సార్వత్రిక ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో భాగం పంచుకున్న ట్రైనీ ఐపీఎస్ అధికారులను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఈ సందర్భంగా అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పోలీస్ పరిశీలకులు మోహన్ ఎం దహిఖర్ ఐపీఎస్, అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్ పాల్గొన్నారు